రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 97. షిరిడి సాయి రూపం

ప॥ షిరిడి సాయి రూపం - సకల దివ్యధామం

జీవితానంద సంధాన - అమృతాంశు కిరణం ॥షిరిడి॥

చ॥1 ఏమి పలుకు అది శాంతి తరంగం

రాలు కరిగించు రసమయ గానం

ఏమి హస్తమది దీనుల కభయం

కోటిపాపాలు హరించు దీపం

సాయి నాథుని పదసన్నిధియే - పరమపదానికి సోపానం ॥షిరిడి॥

చ॥2 సాయి చూపు చంద్రోదయ కిరణం

సాయి లేక జీవనమే భారం

కల్లలెరగని తెల్లని మనసే

సాయిని జేర్చే నిర్మల మార్గం

సాయినాథుని పదసన్నిధియే - పరమ పదానికి సోపానం ॥షిరిడి॥